:: “శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం” ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 17.08.2021 ::

:: గానం : శ్రీ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, శ్రీమతి ఆర్. బుల్లెమ్మ ::

**01.** పల్లవి :

ఎవ్వరి మెచ్చఁ తగవు ఇద్దరిలో రామరామ ।
రవ్వగా సురలు విచారము సేసేరిందుకే ॥ ॥ ఎవ్వరి ॥

**02.** చరణం :

దశరథు యజ్ఞములో తగ నీవు జనియింప ।
దశకంఠుమేనఁ బుట్టె దావాగ్ని ।
వశమైన శాంతితో వర్ణనకెక్కితి నీవు ।
దశకంఠుఁ డండినట్టి ధర్మమందె సమసె ॥ ॥ ఎవ్వరి ॥

**03.** చరణం :

నెఱిఁ తొల్లి సీతకుఁగా నీవు విల్లెత్తఁగాను ।
చెఱకు విల్లెత్తె నీపెఁ జేరె మరుఁడు ।
విఱిగె నీవెత్తినట్టి విల్లయితే నెంతైన ।
విఱుగక ఆతని విల్లు వెసఁ పెండ్లిసేసెను ॥ ॥ ఎవ్వరి ॥

**04.** చరణం :

శ్రీ వేంకటాద్రిమీఁదఁ జేరి యెక్కితివి నీవు ।
ఆ వెలఁది నీవురము అట్టె యెక్కెను ।
దేవుఁడవై ఇందరిలోఁ తిరుగాడుదువు గాని ।
వోవల నాకైతే నీపై వున్నచోనే వున్నది ॥ ॥ ఎవ్వరి ॥

\- - -